తుపాను కారణంగా ఎటువంటి నష్టం జరగకూడదు

కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం : వాయుగుండం కారణంగా జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఎటువంటి నష్టం వాటిల్లకుండా అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు, మండల నోడల్ అధికారులు, ఆర్‌డిఓలతో ఆదివారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాల ప్రభావాన్ని తెలుసుకున్నారు. నదులు, రిజర్వాయర్లు, చెరువుల్లోని నీటి మట్టంపై ఆరా తీశారు.జిల్లాలో ఆదివారం కొంత తెరిపి నిచ్చినప్పటికీ, ఇంకా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని కలెక్టర్ చెప్పారు. తీర ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైతే తరలించేందుకు పునరావాస కేంద్రాలను, ఆహార పదార్థాలను సిద్ధం చేయాలన్నారు. జిల్లా స్థాయితోపాటు, డివిజన్, మండల స్థాయిలో కూడా కంట్రోల్ రూములను ఇప్పటికే ఏర్పాటు చేయడం జరిగిందని, ఇక్కడ సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండి, పరిస్థితిని పర్యవేక్షించాలని, అవసరమైన సహాయ సహకారాలను అందించాలని ఆదేశించారు. కాజ్‌వేలు, కల్వర్టులవద్ద కాపలా కొనసాగించాలని, వీటిపై నుంచి వరద నీరు పారే సమయంలో వాటిపై నుంచి ఎవరూ వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముందుగా రెవెన్యూ సిబ్బందికి సమాచారం ఇచ్చిన తరువాతే, రిజర్వాయర్ల నుంచి నీటిని విడుదల చేయాలని ఇరిగేషన్ అధికారులకు కలెక్టర్ సూచించారు.

నేడు పాఠశాలలు, కళాశాలలకు సెలవు

విశాలాంధ్ర-విజయనగరం: రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో ముందు జాగ్రత్త చర్యగా ప్రభుత్వం నేడు విద్యా సంస్థలకు సెలవు ప్రకటించింది. ఈ మేరకు సోమవారం జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు, ఇతర ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలను మూసివేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రకటనలో తెలిపారు.

శాంతియుతంగా గణేష్ ఉత్సవాల నిర్వహణకు కమిటీ సభ్యులు సహకరించాలి

ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఈ నెల 7న జరగనున్న వినాయక చవితి పండుగ సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసుకొనే గణేష్ పందిళ్ళు, మండపాలు ఏర్పాటు కు తప్పని సరిగా సంబంధిత శాఖల నుండి అనుమతులు తీసుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కోరారు.వినాయక ఉత్సవాలను శాంతియుతంగా ఎటువంటి అల్లర్లు, ఘర్షణలకు తావులేకుండా నిర్వహించు కోవడానికి పోలీసుశాఖకు ప్రజలందరూ సహకరించాలన్నారు. వినాయక ఉత్సవాలు నిర్వహించబోయే వారు ముందుగా కమిటీగా ఏర్పడి, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సింగిల్ విండో విధానంతో https://ganeshutsav.net లాగిన్ అయి, నిర్దేశించిన చలాన రుసుం చెల్లించి, అనుమతులు పొందాలన్నారు. ఉత్సవాల నిర్వహణలో ప్రతీ ఒక్కరూ మత సామరస్యాన్ని పాటించాలని, ఇతర మతాల వారికి ఎటువంటి ఇబ్బందులు గురి చేయకుండా కమిటీ సభ్యులు బాధ్యత వహించాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో అశ్లీల నృత్యాలు, రికార్డింగు డాన్సులు నిర్వహించ రాదన్నారు. ఉత్సవాలను బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించినట్లయితే సంబంధిత పంచాయతీ లేదా మున్సిపల్ అధికారుల నుండి అనుమతులు పొందాలని, అదే విధంగా ప్రైవేటు స్థలాల్లో నిర్వహిస్తే సంబంధిత స్థల యజమానుల నుండి ముందుగా అనుమతులు పొందాలన్నారు. ఉత్సవాల్లో అశ్లీల నృత్యాలు, రికార్డింగు డాన్సులు నిర్వహించినా, ఊరేగింపుల్లో బాణాసంచా వినియోగించినా, బలవంతంగా వసూళ్ళకు పాల్పడితే, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రభుత్వం రైతాంగానికి అవసరమైన ఎరువులు అందించాలి

ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా జగన్

విశాలాంధ్ర-వేపాడ: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అవసరమగు ఎరువులను అందించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్ల జగన్ డిమాండ్ చేశారు.ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరి నాట్లు వేసిన పొలాలకు ప్రస్తుతం జరుగుతున్న వరి ఉబాలాల రైతులు ఎరువులు వేయుటకు వాతావరణము అనుకూలంగా వున్నందున రైతులు సేవ కేంద్రాలులో డీఏపీ,యూరియా ఎరువులు కొరకు రైతులు వెళుతున్న తరుణంలో అనేక సేవ కేంద్రాలలో దొరకటం లేదని. ముఖ్యంగా రైతులు ఎక్కువగా వాడే డీఏపి ఎరువు అందుబాటులో లేకపోవడంతో ప్రైవేటు ఎరువులు దుకాణాలలో రైతులు అవసరమైన ఎరువు కావాలన్న ఇతర ఉత్పత్తులు బలవంతంగా అంట గడుతున్నారన్నారు. అలాగే యూరియా అదనపు ధర వసూలు చేసి రైతులను ఆర్థికంగా మోసం చేస్తున్నారన్నారు.ప్రభుత్వం రైతులకు ఎరువులు సక్రమంగా అందించటంలో సరైన ప్రణాళిక లేక రైతాంగం ఇబ్బంది పడుతున్నారని .ఇప్పటికైనా రైతులకు అవసరమయిన ఎరువులను రైతు సేవ కేంద్రాలు, సొసైటీలు వద్ద అందుబాటులో ఉంచి అధిక ధర,అదనపు ప్రొడక్ట్ లింక్ ను అరికట్టాలని ఏపీ రైతు సంఘం జిల్లా కమిటీ తరుపున డిమాండ్ చేశారు.

పాతబొబ్బిలి ప్రధాన రహదారిలో ఆక్రమణలు తొలిగించండి

కూటమి ఎమ్మెల్యే బేబీ నాయన

విశాలాంధ్ర-బొబ్బిలి : గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలు కారణంగా టిబి ఆర్ థియేటర్ ప్రాంతంలో రోడ్డుపై నీరు నిలువ ఉండిపోవడంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయం పై ఆదివారం ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు దృష్టికి రాగా, మున్సిపల్ కమీషనర్ లాలం రామలక్ష్మి తో కలిసి ఆ ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడ ఉన్న కాలువలు కొంతమేర ఆక్రమణలకు గురికావడంతో వర్షపు నీరు వెళ్లే మార్గంలేక రోడ్డుపై నిలువ ఉండిపోతున్నట్లు తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా చూడాలని ఎమ్మెల్యే బేబీ నాయన మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి కి సూచించారు.

నేడు వై.యస్.రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి

మండల పార్టీ అధ్యక్షుడు జగ్గుబాబు

విశాలాంధ్ర-వేపాడ : నేడు అనగా సోమవారం స్వర్గీయ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలను నిర్వహించడం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి జగ్గు బాబు తెలిపారు.మండల కేంద్రమైన వేపాడలో ఉదయం 9గంటలకు వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరుగుతుందని,కావున ఈ కార్యక్రమానికీ ఎంపీపీ, జడ్పీటీసీ లు,వైస్.ఎంపీపీలు, వైస్సార్సీపీ ముఖ్యనాయకులు,సర్పంచ్‌లు, ఎంపీటీసీ మాజీ చైర్మన్ లు కార్పొరేషన్ డైరెక్టర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనవలసిందిగా ఆయన కోరారు.

ఉక్కు నగర్ విశాఖలో సెప్టెంబర్ 1 2 3 తేదీల్లో ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనాలు

ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మునకాల

విశాలాంధ్ర-బొబ్బిలి : కార్పొరేట్ సంస్థల సంపద పున పంపిణీ ద్వారానే సమ్మేళిత అభివృద్ధి సాధ్యం విశాఖపట్నం ఉక్కు నగర్ లో సెప్టెంబర్ 1 2 3 తేదీల్లో జరుగు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్మిక సంఘం ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనం జయప్రదం చేయాలని పిలుపునిస్తూ ఆదివారం జండా మహల్ జంక్షన్ వద్ద ఏఐటియుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మునకల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ జాతీయ సమ్మేళనాలు కార్యక్రమం మహాసభలో విశాఖ స్టీల్ ప్లాంట్ ను సెయిల్ లో విలీనం చేయాలని, కార్మిక చట్టాలు చట్ట సవరణ పేరుతో తూట్లు పొడిచారని ఆరోపించారు. ఈ ఈ కార్యక్రమంలో ఎల్విఆర్ మూర్తి సత్యనారాయణ, శంకర్రావు పాల్గొన్నారు.

భావితరాలకోసం ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలి

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వారోత్సవాల్లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆదివారం 29వ డివిజన్,శార్వాని నగర్ లో జిల్లా చిరంజీవి యువత, అంజనీపుత్ర చిరంజీవి ప్రజాసేవాసంఘం బ్లడ్‌డోనర్స్ క్లబ్, మరియు అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా చిరంజీవి యువత ప్రతినిధి, జనసేన పార్టీ సీనియర్ నాయకులు లాలిశెట్టి రవితేజ నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం, భవిష్యత్ తరాల కోసం జనసేనాని పుట్టినరోజు బహుమతిగా జనసైనికులు, ఝాన్సీ వీరామహిళలు, ప్రతీ యువతీ యువకులు మొక్కలు నాటాలని, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు (బాలు) ను వారి బృందాన్ని యశస్వి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో 29 వ డివిజన్ టీడీపి ఇంచార్జి చిగురుపాటి కుటుంబరావు, భానురాజు,సంబాన శ్రీధర్, శాస్త్రి,బుజ్జి,శబరీష్, జనసేన లీగల్ సెల్ జిల్లా ఇంచార్జి శనక సుబ్రహ్మణ్యం, జనసేన యువ నాయకులు లోపింటి కళ్యాణ్,ఇజ్జురోతు సూర్య నాగేశ్వర రావు,ముదిలి శ్రీనివాస్, పాల్గున్నారు.

పొలాల్లో నీరు నిలవ ఉండకుండా చూడాలి : ఏఓ

విశాలాంధ్ర-బాడంగి: మండలంలో రైతులు ఇటీవల కురిసిన వర్షాలకు పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ అధికారి శిరీష కోరారు, మండలంలో పలు గ్రామాల్లో ఆమె పర్యటించి రైతులకు సూచనలు అందజేశారు వరి పంట నీటిలో మునిగి తే ,వెంటనే నీరు తొలగించి ఎకరానికి 30 కులాల ఫొటోస్ వేయాలని సూచించారు మెట్టి పంటలైన మొక్కజొన్న, పత్తి, కూరగాయల పంటలో వర్షపు నీరు బయటికి పోయాల కాలువలు ఏర్పాటు చేసుకోవాలని ఆమె సూచించారు .తగ్గిన తర్వాత 19 19 19,మందును లీటర్ నీటికి ఐదు గ్రాములు చొప్పున కలిపి పంటలపై పిచికారి చేయాలని కోరారు. వర్షాలు తగ్గిన వెంటనే హెక్సకొనజోల్ మీటర్ నీటికి రెండు మిల్లీమీటర్ల చొప్పున చేను మొత్తం బాగా తడిసేలా పిచికారి చేయాలని సూచించారు పిన్నవలస, కోడూరు రైతులతో మాట్లాడారు.

తుఫాన్‌పై రెడ్ అలెర్ట్

విశాలాంధ్ర-గుర్ల: తుఫాన్ ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయి అని ప్రభుత్వం రెడ్అలర్ట్ ప్రకటించి నందున ఎన్ఎస్ఆర్ పేట గ్రామం, మన్యపురిపేట గ్రామం లో ప్రజలు, యూత్, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలి.బహిరంగ ప్రదేశంలో ఉన్న చెట్లు క్రింద ఉండటం వలన పిడుగులు పడే అవకాశం ఉంటుంది కావున ఈ రెండు రోజులు ఎటువంటి పనులు పెట్టుకోకుండా తమ ఇళ్ళ వద్ద ప్రజలు ఉంటూ అప్రమత్తంగా ఉండాలి.కరెంట్ పోల్స్ కు దూరంగా ఉండాలి...కరెంటు పోల్స్ తాకరాదు,కరెంటు షాక్ కొట్టే ప్రమాదం ఉంటుందికాలువలు మరియు వాగులు,గెడ్డలు మరియు చంపావతి నది పొంగి ప్రవహించే అవకాశం ఉన్నందున చంపావతి నదిలో స్నానాలు చేయడంగానీ ఈత కోసం దిగడం గాని చేయకూడదు. పాడు బడిన ఇల్లు వర్షాలకు కూలిపోయే అవకాశం ఉన్నందున అటువంటి ఇల్లు ఖాళీ చేయవలెను. రైల్వే స్టేషన్ వద్ద చంపావతి నది వరద ముంపు గురై అవకాశం ఉంది కావున ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.రైతులు తమ పంటలు రక్షించుకునేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవలెను. తాసిల్దార్ పి.ఆదిలక్ష్మి తెలిపారు.

అట్టాడ భూ ఆక్రమణపై అధికారులు స్పందించాలి

గ్రామ సర్పంచ్ అమ్మన్నదొర

విశాలాంధ్ర-జామి: మండలంలోని అట్టాడ గ్రామంలో రియల్ వ్యాపారులు ప్రభుత్వ భూమిని దర్జాగా ఆక్రమించుకుని తమ లేఅవుట్‌లో కలిపి ప్రహరీని నిర్మించినా అధికారులు పట్టించు కోకపోవడం దారుణమని అట్టాడ గ్రామ సర్పంచ్ పోతలఅమ్మన్నదొర అన్నారు. చిన్న ప్రభుత్వ స్థలంలో పాక వేస్తే గగ్గోలు పెట్టే అధికారులు పెద్ద స్థాయిలో భూఆక్రమణ చేసిన వారికి మాత్రం మద్దతుగా నిలవడం ఆశ్చర్యంగా ఉందని ఆవేదన వ్యక్తం చేసారు. తమ ఫిర్యాదులపై స్పందించి సర్వే చేయగా ప్రభుత్వ భూమిని ఆక్రమించారని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, సర్వేయర్‌ల బృందం నిర్ధరణ చేసారని, లేఅవుట్లఓని ప్రభుత్వ స్థలాలలో హెచ్చరిక బోర్డులు కూడా పెట్టారన్నారు. కానీ ప్రభుత్వ భూమి చుట్టూ వేసిన ప్రహరీ గోడను కూల్చక పోవడమేంటని ప్రశ్నించారు. ఈవిషయమై తాము సోమవారం జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేస్తామన్నారు. తక్షణమే అధికారులు స్పందించి ఆక్రమణతో ఉన్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరారు.

రహదారులు దారుణం

తారాపురంఆంజనేయస్వామి గుడి వద్ద జాతీయ రహదారిపై ఏర్పడిన గోతులు.

విశాలాంధ్ర- రామభద్రపురం : మండల పరిధిలోని రహదారులు చాలా దారుణంగా ఉన్నాయి. 26వ నెంబరు జాతీయ రహదారి పరిస్థితి చాలా అధ్వానంగా ఉంది. తారాపురం ఆంజనేయ స్వామి గుడి వద్ద గోతుల ఏర్పడి పలువురు వాహన చోధకులు రోడ్డుపై పడడం వల్ల గాయాలు తగిలి ఆసుపత్రి ఫా లు అవుతున్నారు. రాజాం రోడ్ లో చర్చి వద్ద అదే పరిస్థితి నెలకొంది. మండల కేంద్రంలో సాలూరుకూ వచ్చే రోడ్డు లో వీనస్ బిల్డింగ్ ఎదురుగా చేపల మార్కెట్ కువచ్చేవరకు గోతు లెక్కువగా ఉన్నాయి. దుర్ఘటనలు జరగకముందే జాతీయ రహదారి అధికారులు తక్షణమే స్పందించి గోతులను పూడ్చి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పలువురు వాహన ఛోదకులు కోరుమన్నారు.

లోతట్టు ప్రాంతాల పై మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి చర్యలు

విశాలాంధ్ర-బొబ్బిలి: బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో వాయు గుండం తీరం దాటిన నేపథ్యంలో కురిసిన భారీ వర్షాలకు జలమయమైన రోడ్లను, కాలువలను నీరు నిలిచిపోయే ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి ఆదివారం పరిశీలించి ప్రజలకు అంతరాయం కలుగుకుండా చర్యలు చేపట్టారు.పాత బొబ్బిలి రోడ్డు టి.బి.ఆర్ థియేటర్ వద్ద, జయప్రకాష్ స్కూల్ శివాలయం వీధి వద్ద మరియు రామా టాకీస్ రోడ్డులో నీరు నిలిచిపోయినట్లుగా గుర్తించే ఇన్చార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ మరియు పారిశుధ్య సిబ్బందితో వెంటనే అవసరమైన చర్యలను తీసుకొని వాక్యూమ్ ట్యాంకర్ తో నీటిని తోడివేయించారు. మరింత వర్షం కురిసేటందుకు అవకాశం ఉన్నట్లుగా సమాచారం వచ్చినందున సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

యుద్ధాలు వద్దు శాంతి కావాలి

విశాలాంధ్ర-గరివిడి: గరివిడి పట్టణం లో పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఆపాలి. ఆయా యుద్ధాలు వలన లక్షల మంది ప్రజలు మరణించడం. ఎంతోమంది ప్రజలు నిరాసయలు అయ్యారు దీనికి కారణం అమెరికా వంటి అగ్ర రాజ్యాలు . అమెరికా వంటి రాజ్యాలు తన యుద్ధ సామాగ్రి ని అమ్మడానికి తమ యుద్ధ సామాగ్రిని ప్రపంచ దేశాలకు చూపేందుకు ప్రపంచ దేశాలపై ఆధిపత్యం చూపించేందుకు తీసుకున్న నిర్ణయాలపై పాలస్తీన,ఉక్రెయిన్ వంటి చిన్న చిన్న దేశాలు అతలాకుతం అయే పరిస్థితి. ఇప్పటికైనా మన దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ అమెరికా వంటి దేశాలకు వత్తాసుపలకకుండా పాలసీన,ఉక్రెయిన్, దేశాలకు మద్దతు పలకాలని ప్రపంచ వ్యాప్తంగా శాంతి బద్రతులు కాపాడాలని ప్రపంచ వ్యాప్తంగా సిటూ శాంతి ర్యాలీలు నిర్వహించారు.

జనసేనాని ఆశయ సాధనకు కృషి చేయాలి

జనసేన నేత గురాన అయ్యలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జనసేనాని ఆశయ సాధనకు కృషి చేయాలని జనసేన నేత గురాన అయ్యలు పిలుపునిచ్చారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ఆదివారం ప్రేమ సమాజం,పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో అల్పాహారం ఏర్పాటు చేశారు.స్వీట్స్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ జనసేనాని జన్మదినోత్సవం సందర్భంగా ఈ నెల 2 వ తేదీన సోమవారం పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ముందుగా పైడిమాంబ దేవాలయంలో ప్రత్యేక పూజలు, 5 వ వార్డు బాబామెట్టలో మొక్కలు నాటే కార్యక్రమం, కోరుకొండ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం,కంటి వైద్య శిబిరం, పేదలకు చీరల పంపిణీ, దుప్పాడ గ్రామంలో విద్యార్థులకు పుస్తకాలు, స్వీట్స్ పంపిణీ, 15 వార్డు తెలకల వీధిలో రక్తదాన శిబిరం, పేదలకు దుస్తులు పంపిణీ, అన్నదానం, అలాగే వై.ఎస్ .ఆర్ .నగర్ వైద్య శిబిరం, పూలబాగ్ కాలనీలో విద్యార్థులకు పుస్తకాలు, స్వీట్స్ పంపిణీ, మంగళ వీధిలో విద్యార్థులకు పుస్తకాలు, స్వీట్స్ పంపిణీ,అలాగే పలు వార్డుల్లో కేక్ కటింగ్స్, స్వీట్స్ పంపిణీ నిర్వహిస్తున్నామని తెలియ జేశారు. ఈ జన్మదినోత్సవ వేడుకల్లో వీర మహిళలు, జన సైనికులు, కూటమి నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు కాటం అశ్విని, దుప్పాడ జ్యోతి,పి.రవీంద్ర, పిడుగు సతీష్, ఏంటి రాజేష్, సిరిపురపు దేవుడు, టి.రామకృష్ణ(బాలు) దుప్పాడ నరేష్, కోరుకొండ ప్రసాద్, ఎమ్.పవన్‌కుమార్, ఎస్.సాయి(నాని), శ్రీనివాస్, కె.రామకృష్ణ, లీల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మి గారి కోనేరు గట్టు పై జరుగుతున్న అక్రమ నిర్మాణాలను తొలగించండి

ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట అప్పన్న డిమాండ్

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణ పరిధిలో ఉన్నటువంటి అమ్మి గారి కోనేరు గట్టు పై జరుగుతున్నటువంటి అక్రమ నిర్మాణాలను తొలగించి. ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని. అమ్మి గారి కోనేరు గట్టుపై ఆక్రమణలు చేసి ఇల్లు . పాన్ షాప్ లు నిర్మాణాలు చేపడుతుంటే. ప్రస్తుతం ఉన్నటువంటి అధికార యంత్రాంగం. మున్సిపల్ శాఖ వారు వాటిని అరికట్టడంలో పూర్తిగా విఫలం చెందారని ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట అప్పన్న అన్నారు. గతంలోఅమ్మి గారి కోనేరు గట్టుపై అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో అప్పటి ఆర్డీవో గారికి ఫిర్యాదు మేరకు ఆర్డీవో శేష శైలజా స్వయానా దర్యాప్తు చేసి అమ్మి గారి కోనేరు గట్టుపై అక్రమ కట్టడాలు చేపట్టడం వాస్తవమేనని. వాటిపై తక్షణమే చర్యలు తీసుకుంటామని పత్రికా ముఖంగా తెలియజేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే ఈ చెరువుగట్టుపై నకిలీ ఇల్లు పట్టాల కోసం లక్షల రూపాయలు చేతులు మారిన విషయాన్ని సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పటికే అమ్మి గారి కోనేరు సగానికి పైగాకబ్జాకు గురైందని. ఏదైతే అమ్మి గారి కోనేరు గట్టుపై అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారో వారిపై మున్సిపల్ మరియు రెవెన్యూ శాఖ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకుని అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలి. గతంలో జరిగిన భూ కబ్జాలపై కూటమి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబినాయన) దృష్టి సారించి ప్రభుత్వ భూములను చెరువులను కబ్జాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆస్తులను కాపాడి. పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వ స్థలాలలో ఇల్లు పట్టాలు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ని కోరారు.

చట్టాలపై అవగాహన: ఎస్సై సన్యాసినాయుడు

విశాలాంధ్ర-డెంకాడ: మండ లంలోని పంచాయతీలలో గత రెండు రోజులు గా డెంకాడ ఎస్సై సన్యాసినాయుడు వారి సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు దానిలో భాగంగా ఆదివారం బొడ్డవలస గ్రామపంచాయతీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలతో మాట్లాడుతూ కొత్త చట్టాలపై మరియు మాదకద్రవ్యాలు రోడ్డు ప్రమాదాలు గణేష్ మండపాలపై దీపావళి సామాన్లు సైబర్ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిబ్బంది.

అంతటా అప్రమత్తం

క్షేత్ర స్థాయిలో ముందు జాగ్రత్త చర్యలు

విశాలాంధ్ర-విజయనగరం: భారీ వర్షాలు కారణంగా జిల్లాలో ఎటువంటి నష్టం వాటిల్లకుండా అధికార యంత్రాంగం అప్రమత్తం అయ్యింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు, కలెక్టర్ సూచనలకు అనుగుణంగా అధికారులు క్షేత్ర స్థాయికి తరలి వెళ్లారు. మండల నోడల్ అధికారులంతా శనివారం నుంచి మండలాల్లోనే ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. త్రాగునీరు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకున్నారు. సురక్షిత నీరు అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పలు గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి వ్యాధులపై సర్వే ప్రారంభించారు. తీరప్రాంతాల్లో అధికారులు నిరంతరం సముద్ర తీరాన్ని, అలల తీవ్రతను పర్యవేక్షిస్తున్నారు. ఎప్పటికప్పుడు జిల్లా కేంద్రానికి సమాచారం అందజేస్తున్నారు. వర్షాలు దృష్టిలో పెట్టుకొని వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. హుటాహుటిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను ప్రారంభించారు. కాలువలను యుద్ధ ప్రాతిపదికన శుభ్రం చేయిస్తున్నారు. వ్యాధుల నివారణ పట్ల గ్రామాల్లో ప్రజలకు చైతన్యం కలిగిస్తున్నారు. గెడ్డలు, వాగులు, నదులు పొంగి ప్రవహిస్తుండటంతో, ఇరిగేషన్ అధికారులు రంగంలోకి దిగారు. చెరువులు వద్ద గండ్లు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. కాజ్ వే, వంతెనల వద్ద కాపలా పెట్టారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో కంట్రోల్ రూములు పని చేస్తున్నాయి. కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించారు.

పోలియో రహిత ప్రపంచమే రోటరీ లక్ష్యం

రోటరీ జిల్లా అధ్యక్షులు జె సి రాజు

విశాలాంధ్ర-బొబ్బిలి : పోలియో రహిత ప్రపంచమే లక్ష్యం గా అంతర్జాతీయ రోటరీ సంస్థ కృషి చేస్తున్నదని డిస్ట్రిక్ట్ చైర్మన్ జె సి రాజు అన్నారు ఆదివారంరోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఆదేశం మేరకు పోలియో నిర్మూలనం కు నిధులను సేకరించే కార్యక్రమం బొబ్బిలి క్లబ్ అధ్యక్షులు సింద్రీ శ్రీనివాసన్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మొదటిగా డిస్ట్రిక్ట్ చైర్ జె సి రాజు ఎస్ ఆర్ ఐ హాస్పిటల్ లో నుండి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ రోటరీ సంస్థ గత 50 సంవత్సరాల కృషివల్ల ఈ నాడు ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలు పోలియో రహిత దేశాలుగా మారాయన్నారు. రోటరీ సంస్థ సేకరించిన నిధులకు బిల్ మరియు మిలిందా గేట్స్ ఫౌండేషన్ సహకారం అందిస్తారని పోలియో నిర్మూలనంకు రోటరీ ఇచ్చిన ప్రతి ఒక్క డాలర్ కి మిలిందా ఫౌండేషన్ రెండు డాలర్లు ఇస్తున్నదని అన్నారు దానిలో భాగంగానే బొబ్బిలి రోటరీ క్లబ్ ప్రజలు, సంస్థలు, విద్యాలయాలు, దాతల నుండి నిధుల సేకరణకు కృషి చేస్తామన్నారు. ఒక వ్యక్తి వెయ్యి రూపాయలు పోలియో నిర్మూలానంకు విరాళం ఇస్తే ఆ మొత్తం తో 160 మంది పిల్లలకు రెండుపోలియో చుక్కలు వేయించిన వారవుతారని తెలియ చేశారు... సింద్రీశ్రీనివాసన్ మాట్లాడుతూ పిల్లలే దేశానికి సంపదని వారి ఆరోగ్యానికి రోటరీ అధిక ప్రాధాన్య నిస్తూ పోలియో వైరస్ ను ప్రపంచం నుండి తరిమికొట్టడానికి కృషి చేస్తున్నదని అన్నారు. పిల్లలకు పోలియో చుక్కలు తప్పని సరిగా ఇప్పించాలని కోరారు

నదీ తీర ప్రాంతాలలో తాసిల్దార్ పర్యటన

విశాలాంధ్ర-జామి : అల్పపీడనం కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మండల తాసిల్దార్ ఐ. కృష్ణలత ప్రజలకు సూచించారు. వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలలో నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు చేపట్టాలని రెవెన్యూ సిబ్బందిని ఆమె ఆదేశించారు. ఆదివారం స్థానిక గోస్తది నది తీరప్రాంత గ్రామాలైన వెంకట రాజుపాలెం, జన్నివలస, వెన్నె, తెలగాపాలెం తదితర గ్రామాలలో ఆమె పర్యటించి పరిస్థితిని తెలుసుకున్నారు. ఆయా గ్రామాలలో ఎక్కువగా వ్యవసాయదారులు ఉండడంతో రైతులకు తగు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వైరల్ ఫీవర్ లు ప్రబలే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. మట్టి గోడలతో ఉన్న ఇళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

తెలుగు ప్రజలు అభివృద్ధికై నారా చంద్రబాబు అహర్నిశలూ కృషి

చంద్రబాబు మంచి పాలన దక్షత కలిగిన వ్యక్తి పేదలు కోసం అభివృద్ధి - సంక్షేమం తో పాలన

జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున

విశాలాంధ్ర-చీపురుపల్లి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగు ప్రజలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని నిరంతరం తాపత్రయపడతారని విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. చీపురుపల్లిలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ 1995 సెప్టెంబర్ 1న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు తొలిసారి ప్రమాణస్వీకారం చేసి 29 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారన్నారు. చంద్రబాబు భవిష్యత్తు అవసరాలు కోసం ఆలోచన చేసే మంచి ఆలోచన కలిగిన నాయకుడు అని కొనియాడారు. చంద్రబాబు తెలుగు రాష్ట్రాల ప్రజల ప్రయోజనాల కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు అన్నారు. దేశ రాజకీయా లను ప్రభావితం చేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. హైదరాబాద్ ను అభివృద్ధి చేసి సైబరాబాద్ సృష్టించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని నిర్మించి, పోలవరం పూర్తి చేసి రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చేందుకు చంద్రబాబు చేస్తున్న కృషి వర్ణనాతీతమన్నారు. ఏపీలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి చంద్రబాబు నాయుడు అడుగులు వేస్తున్నారు అన్నారు. ఉమ్మడి విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలోని తోటపల్లి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి పూర్తి చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. పరిపాలన శాంతి యుత వాతావరణం లో కొనసాగించి మంచి పాలన దక్షతుడు అని నిరూపించుకున్నారన్నారు. భోగాపురం విమానాశ్రయం, గిరిజన విశ్వవిద్యాలయం జిల్లాకు మంజూరు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు సమానం గా చూస్తూ పరిపాలన చేస్తున్నారు అని అన్నారు. ...

రాత్రి విధులు నిర్వహిస్తున్న తహసిల్దారి ఎం శ్రీను, డీఎస్పీ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-బొబ్బిలి : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తహశీల్దార్ ఎం శ్రీను ఆధ్వర్యంలో ఇంకా రెండు రోజులుగా తాసిల్దార్ తాసిల్దార్ కార్యాలయంలోనే ఉండి శాతం విధులు నిర్వహిస్తూ సిబ్బంది చేత గ్రామాలను అప్రమత్తం చేస్తున్నారు. అందులో భాగంగానే మండల పరిధిలోని పారాది వద్ద వేగావతి నది నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో తహశీల్దార్ ఎం శ్రీను, డీఎస్పీ శ్రీనివాసరావు లు ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టారు. అప్రోచ్ రోడ్డు మీదగా నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో డీఎస్పీ శ్రీనివాసులు, సి ఎస్ సతీష్ కుమార్, సహకారంతో రామభద్రపురం వైపు పోలీస్ సిబ్బంది ,అలాగే బొబ్బిలి నుండి ఎవరూ రాకుండా రెండంచల భద్రతగా బెర్రీ సెక్యూరిటీ గార్డ్స్ మరియు పోలీసు సిబ్బంది ని ఏర్పాటు చేశారు .

తుపాను పరిసర ప్రాంతాల్లో అప్రమత్తంచేసిన ప్రభుత్వ యంత్రాంగం

తుఫాను నేపథ్యంలో భోగాపురం మండలం తీర ప్రాంత గ్రామాలను సందర్శించిన అధికారులు బృందం

జామి మండలంలో భారీ వర్షాలపై ప్రజలను అప్రమత్తం చేస్తున్న తహశీల్దార్

ఉత్తరాపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల గాంధీనగర్ వద్ద రక్షిత మంచినీటి పథకం పైప్ లైన్ మరమ్మత్తులు

పారాది కాజ్ వే వద్ద నీటి ప్రవాహాన్ని గమనిస్తున్న రెవిన్యూ అధికారులు

ఆర్వో అప్పలనాయుడు సేవలు మరువు రాణివి

బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు

విశాలాంధ్ర -మెరకముడిదాం: మెరకముడిదాం మండలం గర్భా%శీ% పంచాయతీ విఆర్ఓగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన ఆర్ టిఎస్ వి అప్పలనాయుడు సేవలు ఎనలేనివని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు(బేబీనాయన) అన్నారు. ఆదివారం నాడు గర్భా%శీ% గ్రామంలో గల ఎస్ ఎన్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన అప్పలనాయుడు పదవీ విరమణ వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే హాజరు అయ్యారు.పదవీ విరమణ చేసిన అప్పలనాయుడును ప్రజాప్రతినిధులు, రెవిన్యూ సిబ్బంది, గ్రామ సచివాలయం సిబ్బంది శాలువాలు కప్పి, పూల బొకేలుతో ఘనంగా సన్మానించారు.సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరు అయిన ఎమ్మెల్యే బేబీనాయన మాట్లాడుతూ ఎన్ని పదవులు చేసినా, ఎన్ని రకాల ఉద్యోగాలు చేసినా ప్రజలుకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తే అందుకు తగిన గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు. విధులు నిర్వహణలో నిబద్ధతతో పనిచేసే అలవాటు అప్పలనాయుడుది అన్నారు. రెవిన్యూ శాఖలో ఇటువంటి వ్యక్తి పదవీ విరమణ చేయటం ఆ శాఖకు తీరని లోటు అని ఆయన అభిప్రాయ పడ్డారు. ప్రజలుకు శాఖ పరమైన సేవలు అందించటంలో ప్రజలు నుండి మన్ననులు పొందటం అభినందనీయం అన్నారు. అప్పలనాయుడుకు భగవంతుడు ఆయరారోగ్యం ప్రసాధించాలని ఆకాంక్షించారు. అప్పలనాయుడును ఉద్దేశించి ప్రజాప్రతినిధుల ు,అధికారులు పలువురు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అజురఫీ జాన్, తెర్లాం మాజీ శాసన సభ్యులు తెంటు లక్ష్మనాయుడు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు, ఎంపిపి తాడ్డి కృష్ణవేణి,మండల టిడిపి నాయకులు టి సన్యాసి నాయుడు, టి చంద్రశేఖర్, కె ధనుంజయ, ఎం రమణ మోహనరావు,కె మోతీలాల్ నాయుడు,మండల వైసీపీ నాయకులు టి వేణుగోపాల రావు, కె వెంకటరావు,బి నరేష్ కుమార్, పి కృష్ణమూర్తి, రెవిన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్రి టెస్టింగ్ ల్యాబ్, పశు వ్యాధి నివారణ ప్రయోగశాల ప్రారంభించి వదిలేశారు

విశాలాంధ్ర -చీపురుపల్లి: చీపురుపల్లి నియోజకవర్గం వంగపల్లి పేటలో నూతనంగా నిర్మించిన భవనం (డాక్టర్ వైయస్సార్ అగ్రి టెస్ట్ ల్యాబ్,) విత్తనాలు ఎరువులు మరియు పురుగులు నాణ్యత పరీక్షా కేంద్రాలుగాను, పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాలుగాను ఉమ్మడిగా నూతనంగా భవనం నిర్మించడం జరిగింది.పశు సంవరకశాఖ గానీ ఇటు వ్యవసాయ శాఖ అధికారులు గాని వృధాగా వదిలేయడం వల్ల దొంకలు తప్పులు దర్శనమిస్తున్నాయి. ఇలా వదిలేయడం వల్ల పలువురు నుండి విమర్శలను వినిపిస్తున్నవి. ప్రస్తుతం ఈ భవనాన్ని నిర్మించాలంటే సుమారుగా 30 లక్షల ఖర్చవుతుంది. ఇంతటి విలువైన భవనాన్ని కట్టి అధికారులు భవనాన్ని ఎందుకు వృధాగా వదులు తున్నారో తెలియడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకుంటారని నియోజకవర్గ ప్రజలు ముక్తకంఠంగా కోరుకుంటున్నారు.

కొత్త బొద్దాంలో ఉచిత వైద్య శిబిరం

62 మందికి వైద్య పరీక్షలు

బొద్దాం పిహెచ్సి వైద్యాధికారిని రమాదేవి

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని బొద్దాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల కొత్త బొద్దాం గ్రామంలో ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించి 62 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని బొద్దాం పిహెచ్సి వైద్యాధికారిణి ఎల్.రమాదేవి తెలిపారు. జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారం ప్రస్తుతం కురుస్తున్న తుఫాన్ లో భాగంగా వైద్య శిబిరం నిర్వహించాలని ఆదేశాల మేరకు ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ మేరకు ఈ వైద్య శిబిరంలో 62 మందికి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరిగిందన్నారు. అలాగే ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలని, తిను బండారాలపై మూతలు పెట్టాలని, వేడి వేడి ఆహారం తినాలని,పరిసరాలను, పరిశుభ్రంగా ఉండాలని నీరు నిల్వలేకుండ చూసుకోవాలని, సూచనలు సలహాలు అందించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ మూర్తి, సిబ్బంది శేఖర్ బాబు,సంతోషి ఆశలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ హాస్పిటల్స్ సందర్శించిన రామ్ మల్లిక నాయుడు

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లిలో ప్రభుత్వ బాలికల, బాలుర వసతి గృహాలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక నాయుడు సందర్శించి వసతి గృహములో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. హాస్టల్ విద్యార్థినిలతో రామ మల్లిక్ నాయుడు మాట్లాడి వారి చదువు, ఇతర సమస్యలు హాస్టల్ వసతులు, భద్రతా, భోజనం సౌకర్యం గురించి విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. అధికారులతో మాట్లాడి పూర్తి స్థాయిలో మంచి వసతి, భోజనం, చదువు అందే విదంగా మాట్లాడుతామని తెలిపారు. కూటమి ప్రభుత్వం చదువు విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుంటుందని విద్యార్థులందరికీ అండగా ఉంటుందని రామ మల్లిక్ నాయుడు గారు తెలిపారు. మౌలిక సదుపాయాలతో పాటు విద్యార్థుల సమస్యలు తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని ఉన్నతాధికారులను కోరారు. ఎలాంటి సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకు వస్తే గౌరవ ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు సహకారంతో సమస్యలను కచ్చితంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. భోజనం విషయంలో కచ్చితంగా నాణ్యతను పాటించాలని సూచించారు. గౌరవ ముఖ్యమంత్రి,చంద్రబాబు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా పై ప్రత్యకే దృష్టి పెట్టారని విద్యార్థులు చక్కగా చదివి మన తల్లిదండ్రులకు, చీపురుపల్లి నియోజకవర్గానికి గొప్ప పేరును తీసుకురావాలన్నారు.అనంతరం హాస్టల్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టిడిపి కూటమి నాయకులు, కార్యకర్తలు, హాస్టల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఈ వర్షాకాలంలో విష కీటకాలపై అప్రమత్తం

విశాలాంధ్ర-గుర్ల: ఈ వర్షాకాలంలో పాము కాటు మరియు తేలు కాటుకి గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది.కాబట్టి ప్రజలందరూ జాగ్రత్తగా ఉండవల్సిందిగా కోరడం జరుగుతుంది.పాము కాటుకి సరైన సమయంలో విరుగుడు మందు ఇవ్వకపోతే సదరు వ్యక్తి ప్రాణాపాయస్థితిలో పడవచ్చును.వాటికి విరుగుడు మందు మన పిహెచ్సి లో మరియు సిహెచ్సి, నెల్లిమర్ల లో కూడా అందుబాటులో ఉంది. పిహెచ్సి కి దూరంగా ఉన్న గ్రామ ప్రజలు సిహెచ్సి, నెల్లిమర్లలో, దగ్గర ఉన్న వారు పిహెచ్సి లో ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని డాక్టర్ జి. చెన్నైయ కోరారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి : ఎస్ టి యు

విశాలాంధ్ర-విజయనగరం: టౌన్ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ ను వ్యతిరేకిస్తూ ఎస్టియు రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఎస్ టి యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కుర మాన జోగారావు, చిప్పాడ సూరిబాబు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం సిపిఎస్ ని రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చి జిపిఎస్ అనే కొత్త విధానాన్ని ఉద్యోగుల నెత్తిన పెట్టి మోసం చేసిందన్నారు. అలాగే ఈసారి కేంద్ర ప్రభుత్వం 10% ఉద్యోగుల కంటిబ్యూషన్తో యుపిఎస్ ని ప్రవేశపెట్టి ఉద్యోగులను మోసం చేయడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. పాత పెన్షన్ విధానానికి ప్రత్యామ్నాయంగా దేనికి అంగీకరించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డి శ్యామ్, వి గోవిందరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ చిట్టిబాబు, ఎంఏ స్వామి, బి అడివయ్య, పి రాజ్యలక్ష్మి, జిల్లా కార్యదర్శులు బి ఈశ్వరరావు, ఎం తులసీరామ్, ఎస్ బంగారయ్య,మహిళ కార్యదర్శి అరుణ తదితరులు పాల్గొన్నారు

స్పార్క్ సొసైటీ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్పార్క్ సొసైటీ ఆధ్వర్యంలో గురజాడ కళాభారతి ఆడిటోరియంలో మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ మరియు ప్రదర్శన ఆదివారం ప్రారంభించారు.సెప్టెంబర్ 1 నుండి సెప్టెంబర్ 6 వరకు సుమారు 100 రకాల మట్టి గణపతి ప్రతిమలు ప్రదర్శనలో ఉంచారు.ప్రజలకు అందుబాటులో వివిధ ఆకారాలలో, సైజులలో విగ్రహాలు ఉన్నాయి.ముఖ్యఅతిథిగా డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, పాల్గొన్నారు. ముఖ్యంగా యువత పర్యావరణ కాలుష్యము నియంత్రణ కోసం మట్టి గణపతి ప్రతిమలు వాడాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ బొమ్మలు వలన తీవ్ర అస్వస్థతకు గురవుతామని అన్నారు. స్పార్క్ సొసైటీ అధ్యక్షురాలు భవాని పద్మనాభం మాట్లాడుతూ 2007 నుండి మట్టి గణపతి ప్రతిమలు ఉచిత పంపిణీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి రోజూ ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా మట్టి గణపతి ప్రతిమలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పద్మనాభం, చంద్రిక, హెూటల్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, వాసు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా చంద్రన్న పాలన

మాజీ విప్ గద్దె బాబురావు....

విశాలాంధ్ర-చీపురుపల్లి : అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పాలన కొనసాగుతుందని మాజీ విప్ గద్దె బాబురావు అన్నారు. ఆదివారం నాడు చీపురుపల్లి లో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజకీయ చరిత్రలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణసకారం చేసి నేటికీ 30 సంవత్సరాలు గడుస్తుందని ఈ సందర్భంగా గద్దె బాబురావు వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి చీపురుపల్లికి మంచి సంబంధం ఉందన్నారు. అప్పటి రాజకీయ సంక్షోభ సమయంలో చీపురుపల్లి ప్రాంతంలోనే మూడు రోజులపాటు ఉండి ఇక్కడి నుండి బయలుదేరి వెళ్లిన తరువాత తొలిసారిగా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారన్నారు. ఇప్పటివరకు చీపురుపల్లి కేంద్రానికి సుమారు 12సార్లు చంద్రబాబునాయుడు పర్యటించారన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలో కొత్త వరవడికి నాంది పలికారన్నారు. జకీయ చాణుక్యునిగా పేరుగాంచిన చంద్రబాబు దేశంలో పెద్దలందరినీ కలిపి న మేధావి అన్నారు. నదుల అనుసంధానం కోసం తాపత్రయపడుతూ ఆ దిశగా ప్రయాణం కొనసాగిస్తున్నారు అన్నారు . అప్పటిలో దేశ ప్రధాని పదవి అవకాశం వచ్చిన చంద్రబాబు నాయుడు తిరస్కరించి రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి పదవిలో కొనసాగారన్నారు. అదేవిధంగా రాష్ట్ర సినిమా పరిశ్రమల తాతమ్మ కలలు సినిమా నుండి సినీ రంగానికి అడుగుపెట్టిన నందమూరి బాలకృష్ణకు సినీ చరిత్రలో నేటితో 50 ఏళ్లు పూర్తయింది అన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలోని చీపురుపల్లి ప్రధాన కేంద్రంలో బాలకృష్ణ సినిమాలు రికార్డులు సృష్టించే అన్నారు . సమరసింహారెడ్డి 175 రోజులు, డిక్టేటర్ 112 రోజులు, నరసింహనాయుడు వంద రోజులు, లక్ష్మీ నరసింహ వంద రోజులు, సింహ వంద రోజులు చీపురుపల్లి లోనే విజయవంతంగా ప్రదర్శించే అన్నారు. 30 ఏళ్ల చంద్రబాబు నాయుడు రాజకీయ ప్రస్థానం, 50 ఏళ్ల సినీ రంగ ప్రస్థానం బాలకృష్ణ పూర్తి చేసిన సందర్భంగా చీపురుపల్లి పట్టణంలోని బాపూజీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో బాలకృష్ణ అభిమాన సంఘ అధ్యక్షులు ఎమ్మెస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ కోట నియోజకవర్గం సమస్యల పరిష్కారానికి సీఎం హామీ

బిజెపి ప్రచార కమిటీ సభ్యుడు గోకాడ మహేష్

విశాలాంధ్ర-వేపాడ: శృంగవరపుకోట నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారని బిజెపి విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రచార కమిటీ మెంబర్ గోకాడ మహేష్ తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆగస్టు 30, 31వ తేదీలలో విజయవాడ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి కార్యాలయాలను సందర్శించి నియోజకవర్గ సమస్యలను తీసుకెళ్లడం జరిగింది అన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో చాలా గ్రామాల్లో ఇంటింటి కొళాయిల లేకపోవడం వలన త్రాగునీటికి ప్రజలు చాలామంది ఇబ్బందులు పడుతున్నారని, అలాగే నియోజకవర్గంలో అనార్హులకు పెన్షన్లు ఎక్కువగా ఉన్నాయని దానివలన నిజమైన అర్హులుకు అన్యాయం జరుగుతుందని వెంటనే ప్రభుత్వం స్పందించి అనర్హులను తొలగించి అర్హులకు పెన్షన్లు మంజూరు చేయాలని కోరడం జరిగిందన్నారు.అలాగే గత వైసిపి పాలనలో ప్రభుత్వ భూములు కబ్జాతో పాటు ఆక్రమణలకు గురయ్యాయని వాటిపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని నిరుపే దలను ఆదుకోవా లని కోరడం జరిగిందని, అలాగే నియోజకవర్గంలో నిరుద్యోగ యువత ఎక్కువగా ఉన్నందున నియోజ కవర్గంలో పరిశ్రమలను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని, పలు సమస్యలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి కే.పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించి నియోజకవర్గ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని అలాగే ఇటువంటి సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని అందుకే యువతను ఎక్కువ ప్రోత్సహించడం జరుగుతుందని సీఎం చంద్రబాబు అన్నారని తెలిపారు.అలాగే విజయనగరం జిల్లా కలెక్టర్కు ఈ సమస్యలను పంపించి సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారన్నారు.

గరివిడిలో దోపిడీకి పాల్పడిన ముగ్గురు అరెస్టు

-మరో ఇద్దరి గురించి గాలిస్తున్నట్లు వెల్లడి

- బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీనివాసరావు



విశాలాంధ్ర-గరివిడి : విజయనగరం నుండి రాజాం వైపు ఆగష్టు 21న రాత్రి 10-30 గంటల సమయంలో వెళ్ళుచున్న పశ్చిమ బెంగాల్ రాష్ట్రంకు చెంది, ప్రస్తుతం రాజాంలో బంగారు పనులు చేస్తున్న దిల్వార్ హుస్సేన్ మాలిక్ (ఫిర్యాది) మరియు షేక్ నజీర్ (యజమాని) బైకుపై వెళ్తూ, గరివిడి మండలం అప్పన్నవలస వద్దకు చేరేసరికి గుర్తు తెలియని వ్యక్తులు పల్సర్ బైకు పై వచ్చి, వారి మోటారు సైకిల్ ను అడ్డగించి, కంటిలో కారం కొట్టి, "మాల్ నిఖల్" అని హిందీలో అంటూ, వారి వద్ద ఉన్న బంగారు వస్తువులు ఇవ్వాలని తుపాకితో కాల్పులు జరిపి, ఇనుప రాడ్ తో కొట్టగా, వారు తమ వద్ద ఎటువంటి వస్తువులు లేవని చెప్పడంతో వారి వద్ద రెండు మొబైల్ ఫోన్లు, రూ. 2800/- ల నగదు దోచుకొని పోయారు. ఈ క్రమంలో నిందితులు దిల్వార్ హుస్సేన్ మాలిక్ పై నాటు తుపాకితో కాల్పులు జరపగా, నజీర్ పై మరో వ్యక్తి ఇనుప రాడ్ తో దాడికి పాల్పడ్డారు. దిల్వార్ హుస్సేన్ వారి బెదిరింపులకు లొంగకుండా వారి వద్ద గల బంగారు వస్తువులు బయట పారేశారు. నిందితులు జరిపిన దాడిలో ఇరువురికి రక్త స్రావం కాగా, రాజాం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొంది, గరివిడి పోలీసులకు ఫిర్యాదు చెయ్యడంతో, పోలీసులు ఆగష్టు 22న కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసును తీవ్రంగా పరిగణించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో చీపురుపల్లి ఇంచార్జ్ డిఎస్పీ అయిన బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీనివారావు ఆధ్వర్యంలో చీపురుపల్లి సిఐ జి.శంకరరావు, సీసీఎస్ సిఐ ఎ.సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసు బృందంను ఏర్పాటు చేసి, దర్యాప్తు చేయాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ గారి ఆదేశాలతో ఈ బృందం దర్యాప్తు చేపట్టింది. దర్యాప్తులో నేరంకి పాల్పడిన వ్యక్తులు (ఎ-1) ముబారక్ మొల్ల, (ఎ-2) బప్పి (ఎ-3) రహీమ్ (ఎ-4) అబ్బిర్ హుసేన్ మొల్ల (ఎ-5) నఫీరుద్దీన్ ఘూజీ అను వార్లు పశ్చిమ బెంగాల్ నుండి గోల్డ్ స్మిత్ లు గా పని చేస్తూ, వేరువేరు ప్రాంతాల్లో నివసిస్తూ, పనులు చేసుకుంటున్నారు. వీరు ఫిర్యాది అయిన దిల్వార్ హుస్సేన్ మాలిక్, యజమాని షేక్ నజీర్ వద్ద గోల్డ్ స్మిత్ గా పని చేస్తూ, వారానికి రెండు సార్లు విజయనగరం వచ్చి, వారు తయారు చేసిన బంగారు వస్తువులకు హెూల్ మార్క్ వేయించి, తిరిగి రాజాం వస్తున్నట్లుగా గుర్తించారు. సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో (ఎ-1) ముబారక్ మొల్ల ఒక ప్రణాళిక రూపొందించారు. ఇందులో భాగంగా ఎ-1 ముబారక్ మొల్ల తన ప్లాన్ ను ఎ-2 బప్పి, ఎ-5 నాఫీరుద్దీన్ ఘూజీ కి చెప్పగా, ప్లాన్ అమలు చేసేందుకు అంగీకరించారు. ప్లాన్ లో భాగంగా ఎ-4 అబ్బిర్ హుస్సేన్ మొల్ల, ఎ-5 నాఫీరుద్దీన్ ఘూజీ ఎపి 39 ఎంఎన్ 5301 నంబరు గల పల్సర్ బైకును కొనుగోలు చేసారు. ప్లాన్ లో భాగంగా ఎ-1 ముబారక్ మొల్ల %ా%-2 బప్పి, ఎ-3 రహీమ్ ను చీపురుపల్లి తీసుకొని వచ్చి, చీపురుపల్లి శివార్లలోని మెట్ట కాలనీలో ఇల్లు అద్దెకు తీసుకొని, అందులో ఉంచాడు. %ా%-4 అబ్బిర్ హుస్సేన్ మొల్ల, ఎ-5 నాఫీరుద్దీన్ ఘూజీ కు షాపు యజమాని అయిన షేక్ నజర్ కదలికలను ఎ-1 ముబారిక్ మొల్ల కు సమాచారం అందించారు. పక్కా ప్లాన్ తో %ా%-1 ముబారక్ మొల్ల కారం పొడి, ఇనుప రాడ్ ను %ా-2, ా%-3 అందించారు. ఎ-2, ఉ-3 లు దిల్వార్ హుస్సేన్ మాలిక్, షేక్ నజీర్ లను ఆగష్టు 21 రాత్రి అడ్డగించి, బంగారు నగలు దోచుకొని పోవాలనే లక్ష్యంతో ఇనుప రాడ్ తో కొట్టి, నాటు తుపాకి తో కాల్పులు జరిపి, రెండు మొబైల్స్, రూ. 2800/- ల నగదు దోచుకొని పోయారు. ఈ కేసులో నేరంకి పాల్పడిన ఎ-1 ముబారక్ మొల్ల, ఎ-4 అబ్బిర్ హుస్సేన్ మొల్ల, ఎ-5 నఫిరుద్దీన్ ఘూజిలను అరెస్టు చేసి , రిమాండ్ కు తరలిస్తున్నట్లుగా గరివిడి పోలీసు స్టేషనులో నిర్వహించిన మీడియా సమావేశంలో డిఎస్పీ పి.శ్రీనివాసరావు వివరాలు వెల్లడించారు. ఈ కేసులో కీలకమై, పరారీలో ఉన్నఎ-2 బప్పి, ఎ-3 రహీమ్ ల గురించి గాలింపు చర్యలు చేపట్టామని, త్వరలో వారిని కూడా అరెస్టు చేస్తామన్నారు. ఈ కేసు చేధనలో క్రియాశీలకంగా పని చేసిన అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించినట్లుగా డిఎస్పీ పి శ్రీనివాసరావు తెలిపారు.గరివిడి పోలీసు స్టేషనులో నిర్వహించిన మీడియా సమావేశంలో చీపురుపల్లి సిఐ జి.సత్యనారాయణ, సీసీఎస్ సిఐ ఎ.సత్యనారాయణ, గరివిడి ఎస్సై ఎల్. దామోదరరావు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రేపటినుంచి పొలం పిలుస్తోంది...

మండలంలో వర్షాల నష్టం లేదు

వ్యవసాయాధికారి కిరణ్కుమార్ వెల్లడి

విశాలాంధ్ర-జామి: రైతుల సంక్షేమానికి, అభివృద్ధికి అవసరమైన సూచనలు అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పొలం పిలుస్తోంది కార్యక్రమం రేపటినుంచి నిర్వహించనున్నారు. వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో నిర్వహించే ఈకార్యక్రమంలో అనుభంద శాఖలైన పశుసంవర్ధకశాఖ, మత్స్యశాఖ, ఉద్యానశాఖ, మార్కెటింగ్ శాఖ, పట్టు పరిశ్రమలశాఖ, ఆత్మ విభాగంలనుంచి సిబ్బంది సైతం ఈపొలొ పిలుస్తోంది కార్యక్రమంలో భాగస్వామ్యులుగా ఉన్నారు. ఈ పొలంపిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతుల పొలాలకు వద్దకు వెళ్ళి రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహణతోపాటు ఖరీఫ్ కాలంలో అధిక దిగుబడులు సాదించేందుకు అవసరమైన సలహాలను అందిస్తారు.అలాగే సమగ్ర వ్యవసాయ యాజమాన్య పద్ధతులు, తెగుళ్ళనివారణపై చర్యలు వంటి అంశాలపై రైతులకు వివరిస్తారు. జామి మండలానికి సంభందించి ఈనెల 3వ తేదీన జామిపంచాయతీ పరిదిలోని అప్పన్న పొలెంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తామని మండల వ్యవసాయాధికారి పి. కిరణ్కుమార్ తెలిపారు.ఈ ప్రారంభరోజు కార్యక్రమానికి ఎస్కోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి హాజరవుతారని, ఆమెతోపాటు వ్యవసాయశాఖ ఎడి ఎల్.విజయ హాజరవుతారన్నారు.

వంగర కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కు అభినందన సభ



విశాలాంధ్ర-వంగర : వంగర ప్రాథమికారోగ్య కేంద్రం పనిచేసి రిటైర్ ఆయన సీ హెచ్ ఓ చొక్కాపు రామారావుకు హాస్పటల్ సిబ్బంది అభినందన సభను ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు. ఆదివారం నాడు హాస్పటల్ ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభ కు హాజరైన ఎంపీపీ సురేష్ ముఖర్జీ రామారావు దంపతులను దుశ్శాలువతో ఘనంగా సన్మానించిన అనంతరం జరిగిన సమావేశంలో ఆయన ఈ సందర్భంగా ప్రసంగించారు. సుమారుగా 42 సంవ్వత్సరాలు విజయనగరం,ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో వివిధ హెూదాల్లో పనిచేసి ప్రజల కు విశేష సేవలందించారని ఆయన కొనియాడారు. అంతే కాకుండా గత రెండేళ్లుగా వంగర ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గావిషేశసేవ లందించారన్నారు 1983లో మొదటిసారిగా ఆరోగ్యశాఖలో ఉద్యోగప్రస్థానమారంభించిన రామా రావు జిల్లాలో వివిధ హెూదాల్లోనేటి వరకూ ఆరోగ్య మహాభాగ్యాన్ని ప్రజలకందించిన వ్యక్తి గా ఆన వివరించారు.తన వృత్తి పట్ల సేవాదృకృథంతోపనిచేసినవ్యక్తన్నారు.వృత్తిని దైవంగా ఆరాధించి ప్రజల ఆరోగ్యకోసం నిరంతరం పరితపించిన వ్యక్తి రామా రావన్నారు. వంగర పీహెచ్ సీలో మంచి సర్వీస్ అందించి మారు మూల వంగరలో సీనియర్ అధికారి అయినఈయన మెడికల్ ఆఫీసర్లకుచక్కని సలహాలిచ్చిపీహెచ్సీ కి మంచి పేరు తీసుకొచ్చారన్నారు కార్య క్రమంలోపలువురు తోటి ఉద్యోగులు, ప్రజాప్రతినిధులుప్రసంగించారు

కృష్ణాజీ సేవాలు సమాజానికి మరింత ఉపయోగ పడాలి : ఎమ్మెల్సి రఘువర్మ

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : పదవి విరమణ అనేది వృత్తికి గాని మనిషికి కాదని అందువల్ల కృష్ణాజీ ఇంతవరకు ఒక వైపు ఉద్యోగం మరోవైపు సమాజం కోసం అనేక కార్యక్రమాలు చేస్తూ వచ్చారని ఇక నుంచి పూర్తి స్థాయిలో సమాజానికి ఉపయోగం కలిగే కార్యక్రమాలు చేస్తారని అసిస్తున్నానని ఉత్తరంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సి పాకలపాటి రఘువర్మ అన్నారు, ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ భవన్ లో పార్వతీపురం మన్యం జిల్లా ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో ఎం వి ఆర్ కృష్ణాజీ ఉద్యోగ విరమణ సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కృష్ణాజీ తనకు చాలా ఏళ్ళు గా తెలుసునని ఆయన ఏ కార్యక్రమం తలపెడితే అది విజయవంతం అయ్యేవరకు నిద్రపోరని ఉద్యోగం ఉద్యమం రెండింటిని సమన్వయము చేసుకొంటూ ఎన్నో మంచి మంచి విజయాలను అందుకున్నారని ఆయన కొనియాడారు, కష్టాలు ఎదురైన జడవక ఎదురొడ్డి ముందుకు సాగి మరిన్ని విజయాలు అందుకొన్నారని అన్నారు. ఈ సభలో పాల్గొన్న గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ఇ బి ఉమాశంకర్, మెప్మా పీడీ బి సుధాకర్ రావు, డ్వామా పీడీ కె రామచంద్రరావు, పంచాయతీ రాజ్ రిటైర్డ్ ఎస్ఇ లు కె ఎన్ వి ప్రసాద్ సత్యనారాయణ తదితరులు ప్రసంగిస్తూ కృష్ణాజీ ఏక కాలంలో బహుముక కార్యక్రమాలు చేయగలరు అందుకు ఉదాహరణ ఒక పక్క ఉద్యోగం మరో పక్క ఉద్యమం చేయడం ఇవి కాకుండా పుస్తకాలు రాయడం చదువుకొని పిహెచ్ డి తో పాటు లా కూడా పూర్తి చేయడమంటే చిన్న విషయం కాదు, అది కృష్ణాజీ కే సాధ్యం అని వారు కొనియాడారు. కృష్ణాజీ ఉద్యోగ ఒక తరం ఇంజనీర్లు మరి సర్వీస్ లో లేనట్టే అని వారు అన్నారు కృష్ణాజీ ఉద్యోగ జీవితంలో అటు అధికారులు ఇటు ప్రజాప్రతినిధులు ప్రజలు అందరి ఆధారాభిమానాలు చూరగొన్నారు భవిష్యత్తు లో సమాజంలో మరిన్ని పేరు ప్రతిష్టలు సంపాధించాలని వారు కోరారు ఈ కార్యక్రమానికి ఎమ్ వి ఎన్ వెంకటరావు అధ్యక్షత వహించారు. అనంతరం ఇంజనీరింగ్ అధికారులు సిబ్బంది కుటుంబ సభ్యులు స్నేహితులు కాంట్రాక్టర్ లు ఇతరులు కృష్ణాజీ స్వరూప దంపతులను ఘనంగా సత్కరించారు దీనికి ముందు కృష్ణాజీ రాసిన పుస్తకం ను ఎమ్మెల్సి రఘువర్మ ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో పిఆర్ ఇఇ కే జీ జె నాయుడు , డిఇఇ లు శర్మ ప్రసాద్ నాయుడు, రిటైర్డ్ డిఇ దివాకర్, జన విజ్ఞాన వేదిక నాయకులు గురజాడ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.